క్లుప్తంగా

రైల్వే స్టేషన్‌లో హెల్ప్ డెస్క్



సామర్లకోట రైల్వే స్టేషన్‌లో ఏర్పాటు చేసిన హెల్ప్‌డెస్క్

సామర్లకోట: దానా తుపాను తీవ్రంగా ఉంటుందని వాతావరణ శాఖాధికారుల సూచనల మేరకు రైల్వే స్టేషన్లలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసినట్టు స్థానిక రైల్వే స్టేషన్ మేనేజర్ ఎం రమేష్ తెలిపారు. గురువారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ, తుపాను కారణంగా రైళ్ల రద్దు, ఆలస్యం వంటి సమాచారాన్ని ఈ హెల్ప్ లైన్‌లో తెలుసుకోవచ్చని చెప్పారు. ఈ మేరకు సామర్లకోటలో 0884-2327010, రాజమహేంద్రవరం 0883-2420541, తుని 08854-252172 నంబర్లలో సంప్రదించవచ్చని తెలిపారు.

అమరవల్లిలో రీ సర్వే గ్రామ సభ

కొత్తపల్లి: మండలంలోని అమరవల్లిలో గురువారం తహసీల్దార్ చిన్నారావు ఆధ్వర్యంలో రీ సర్వే రెవెన్యూ గ్రామ సభ నిర్వహించారు. రీ సర్వేకు సంబంధించి భూ సమస్యలపై దరఖాస్తులు స్వీకరించారు. శుక్రవారం ఇసుకపల్లి, శనివారం నాగులపల్లి-1, మంగళవారం నాగులపల్లి-2, నవంబర్ 1న కొండెవరం-1, 2న కొండెవరం-2, 5న యండపల్లి-1, 6న యండపల్లి-2, 7న కుతుకుడుమిల్లి, 8న వాకతిప్ప, 12న కొత్తపల్లి, 13న ఉప్పాడ, 14న సుబ్బంపేట, 16న గొర్సలో గ్రామ సభలు నిర్వహించనున్నట్టు తహసీల్దార్ తెలిపారు. కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

కొత్తపల్లి: ఆసుపత్రిలో చికిత్స పొందుతూ వ్యక్తి మృతి చెందిన ఘటనపై కేసు నమోదు చేసినట్టు స్థానిక పోలీసులు గురువారం తెలిపారు. వివరాల్లోకి వెళితే... నాగులపల్లికి చెందిన కాదులూరి గంధాలరెడ్డి (48) గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. దీంతో మనస్థాపానికి గురైన గందాలరెడ్డి గత నెల 17న గడ్డి మందు తాగాడు. అస్వస్థతకు గురైన అతడిని కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ గురువారం మృతి చెందాడు. ఆసుపత్రి నుంచి వచ్చిన సమాచారం మేరకు హెడ్ కానిస్టేబుల్ ప్రకాష్ కేసు నమెదు చేశారు.

హాస్టల్ సమీపంలో సెప్టిక్ ట్యాంకర్లు


బాలికల హాస్టల్ సమీపంలో పార్కింగ్ చేసిన సెప్టిక్ ట్యాంకర్

సామర్లకోట: పట్టణంలోని రాజీవ్ గృహకల్ప వెనుక భాగంలో ఉన్న బీసీ బాలికల హాస్టల్ వద్ద సెప్టిక్ క్లీనింగ్ ట్యాంకర్లు పార్కింగ్ చేయడం వలన భరించలేని దుర్వాసన వస్తోందని హాస్టల్ విద్యార్థినులు వాపోతున్నారు. రాత్రి సమయంలో భోజనాలు చేసే విద్యార్థినులు కొంత మంది వాసనకు వాంతులు చేసుకుంటున్నారనే ఫిర్యాదులు ఉన్నాయి. హాస్టల్ సమీపంలో ట్యాంకర్లను తొలగించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఎన్ని పర్యాయాలు ఫిర్యాదులు చేసినా.. ఎవరూ పట్టించుకోవడం లేదని వార్డు కౌన్సిలర్ రెడ్డి లోవకుమారి ఆవేదన వ్యక్తం చేశారు. దూర ప్రాంతాల నుంచి వచ్చి స్థానిక హాస్టల్‌లో ఉంటున్న విద్యార్థినుల ఆరోగ్యాన్ని కాపాడాల్సిన బాధ్యత స్థానికులపై ఉందని, దీనిని దృష్టిలో ఉంచుకుని మున్సిపల్ అధికారులు పట్టణానికి దూరంగా సెప్టిక్ క్లీనింగ్ ట్యాంకర్లు పార్కింగ్ చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

సినిమాలు



పెద్దాపురం	
లలితా స్క్రీన్-1	వీనమ్
లలితా స్క్రీన్-2	దేవర పార్ట్-1
వీరభద్ర	లగ్గం
శోభా	పొట్టేలు
సామర్లకోట	
అనుశ్రీ స్క్రీన్-1	దేవర పార్ట్-1
అనుశ్రీ స్క్రీన్-2	జనక అయితే గనక
విఘ్నేశ్వర	వీనమ్
పిఠాపురం	
అన్నపూర్ణ	గ్యాంగ్ స్టార్
శ్రీపూర్ణ	దేవర
శ్రీసత్య	సత్యం సుందరం
శ్రీవెంకటేశ్వర	మిస్టర్ సెలబ్రిటీ
ఉప్పాడ	
శ్రీనివాస	దేవర

మసకబారిన దీపాలు

ఒకప్పుడు దీపావళి అంటే అందరికీ పండగే. బాణసంచా కాల్చేందుకు చిన్నపిల్లలు, పెద్దలనే తేడా లేకుండా ఉత్సాహం చూపించేవారు. కాలక్రమేణా బాణసంచా వినియోగం తగ్గడం, వాటి తయారీ కేంద్రాలపై ప్రభుత్వ నిబంధనలు కఠినతరం చేయడం.. బాణసంచా తయారీదార్లపై తీవ్ర ప్రతికూల ప్రభావం చూపింది. ఒకప్పుడు బాగా వెలిగిన వారి జీవితాలు.. ఇప్పుడు చీకట్లో మసకబారుతున్నాయి.

- కనుమరుగవుతున్న బాణసంచా తయారీ
- నియోజకవర్గంలో పలు కేంద్రాలు
- వర్షాలకు ధరలు క్షీణించే అవకాశం
- శివకాశీ సరకులకే ప్రాధాన్యం

సామర్లకోట: దీపావళి వస్తుందంటే వేట్లపాలెంలోని బాణసంచా ప్రతిఒక్కరికీ గుర్తుకు వస్తుంది. వేట్లపాలెంలో బాణసంచా తయారీ ఒక కుటీర పరిశ్రమగా ఉండేది. దాంతో వేట్లపాలెం పరిధిలో ఎనిమిది తయారీ కేంద్రాలు శాశ్వత లైసెన్సులు కలిగి ఉండేవి. ఏడాది పొడవునా బాణసంచా తయారు చేసేవారు. అయితే వీటి సంఖ్య మూడుకు పడిపోయింది. వేట్లపాలెం నుంచి తయారు చేసిన బాణసంచాను పెళ్లిళ్లు, పండగలు, ఉత్సవాలకు ఉపయోగిస్తారు. అనేక సినిమాలలో వేట్లపాలెం బాణసంచాను ఉపయోగించారంటే.. వీరి బాణసంచా తయారీ నైపుణ్యం అర్థమవుతుంది. రాష్ట్రవ్యాప్తంగా జరిగే బాణసంచా పోటీల్లో ఇక్కడి వారు అనేక బహుమతులు పొందారు.

ప్రభుత్వ నిబంధనలతో..

ఈ బాణసంచా తయారీ కేంద్రాల్లో తరచూ అగ్ని ప్రమాదాలు సంభవించి, అనేక మంది చనిపోవడంతో, ప్రభుత్వం కఠిన నిబంధనలను విధించింది. ఆ నిబంధనలను అమలు చేయలేకపోవడంతో కొంత మంది బాణసంచా తయారీకి స్వస్తి పలికారు. దాంతో వేట్లపాలెంలో మూడు, జి.మేడపాడులో ఒక కేంద్రంలో మాత్రమే బాణసంచా తయారు చేస్తున్నారు. పెద్దాపురం మండలంలో జి.రాగంపేటలో రెండు, గోరింటలో ఒక బాణసంచా తయారీ కేంద్రం ఉన్నాయి. ఆయా కేంద్రాల్లో డిస్కో చిచ్చుబుడ్లు, చార్జి లైట్లతో పాటు, ఔట్లు, రాకెట్లు, మిడతల దండు, ముత్యాల పందిరి వంటి బాణసంచా తయారు చేస్తారు. దీపావళి సమయంలో వివిధ శాఖల అధికారుల వేధింపులు పెరిగాయనే వాదనలు వినిపిస్తున్నాయి. ఈ క్రమంలో మరి కొంత కాలానికి బాణసంచా తయారీ కనుమరుగయ్యే అవకాశాలు లేకపోలేదంటున్నారు.

శివకాశీ షాపుల జోరు

దీపావళిని పురస్కరించుకుని శివకాశీ నుంచి బాణసంచా కొనుగోలు చేసి, ఇక్కడ వాటిని విక్రయించడానికి అనేక మంది తాత్కాలిక లైసెన్సు పొందారు. ఈ మేరకు పెద్దాపురంలో సుధా ఫ్యాక్టరీ సమీపంలోను, సామర్లకోటలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలోను, వేట్లపాలెంలో కెనాల్ రోడ్డులోను బాణసంచా విక్రయాలకు తాత్కాలిక షాపులు ఏర్పాటు చేస్తున్నారు.. బాణసంచా తయారీ షాపుల సంఖ్య తగ్గిపోవడంతో, శివకాశీ బాణసంచాకే డిమాండ్ ఉండే అవకాశం ఉంది. శివకాశీ సామగ్రి అమ్మకాలలో లాభాలు ఎక్కువగా ఉంటాయి. సుమారు మూడు నెలలుగా వర్షాలు కురియడంతో బాణసంచా తయారీకి అవరోధాలు ఏర్పడ్డాయని తయారీదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దాంతో ఈ ఏడాది బాణసంచా ధరలు మండిపోయే అవకాశం ఉందంటున్నారు.


తాటాకు టపాకాయలు కడుతున్న కార్మికులు


రాకెట్లు తయారు చేస్తున్న కూలీలు

అనుమతి లేకపోతే చర్యలు



బాణసంచా తయారీ, కాల్చే సమయంలో తగు జాగ్రత్తలు తీసుకోకపోతే అగ్ని ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. దీనిని దృష్టిలో ఉంచుకొని వివిధ శాఖల అధికారుల పర్యవేక్షణతో షాపులను పరిశీలించి, అనుమతి ఇచ్చారు. నిబంధనలు పాటించకపోతే షాపుల యజమానులపై చర్యలు ఉంటాయి. అనుమతి లేకుండా బాణసంచా తయారు చేస్తే చర్యలు తీసుకుంటాం. బాణసంచా కాల్చే సమయంలో పిల్లల వద్ద పెద్దలు దగ్గరుండాలి.

– కొవ్వూరి చంద్రశేఖరరెడ్డి, తహసీల్దార్, సామర్లకోట

నిర్ణీత ప్రదేశాల్లోనే విక్రయాలు



రెవెన్యూ, పోలీసుల సహకారంతో అగ్నిమాపక, స్థానిక సిబ్బందితో కలిసి బాణసంచా తయారీ కేంద్రాలు, తాత్కాలిక షాపులు ఏర్పాటు చేసే ప్రదేశాలను గుర్తించారు. నియోజకవర్గ పరిధిలో బాణసంచా విక్రయాలకు 45 షాపులకు అనుమతి ఇచ్చారు. జనావాసాలకు దూరంగా బాణసంచా విక్రయాల షాపులు ఉండే విధంగా చర్యలు తీసుకున్నాం. అనుమతి ఇచ్చిన ప్రదేశాల్లో మాత్రమే బాణసంచా విక్రయాలు చేయాలి. ఆయా బాణసంచా షాపుల వద్ద నీరు, ఇసుక, అగ్ని నిరోధక యంత్ర పరికరాలను అందుబాటులో ఉంచుకోవాలి.

– ఎం.శ్రీహరిజగన్నాథ్, జిల్లా సహాయ అగ్నిమాపకాధికారి, పెద్దాపురం

పైపులైన్ లీకేజీలను పట్టించుకోరా..?

- పెద్దాపురం మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం
- నెల రోజులుగా వృథాగా పోతున్న తాగునీరు


సామర్లకోట ఈటీసీ వద్ద ఏర్పడిన తాగునీటి పైపులైన్ లీకేజీ

సామర్లకోట: పైపులైను లీకేజీ కారణంగా తాగునీరు వృథాగా పోతున్నా.. పెద్దాపురం మున్సిపల్ అధికారులు పట్టించుకోవడం లేదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. స్థానిక కాకినాడ రోడ్డులో ఉన్న సాంబమూర్తి రిజర్వాయరు నుంచి ఐదు తూముల మీదుగా బ్రౌన్‌పేట, సీబీఎం సెంటర్, ఇండస్ట్రియల్ ఎస్టేట్ రోడ్డు మీదుగా పైపులైన్ పెద్దాపురం వాటర్ ట్యాకులకు వెళుతుంది. ఇండస్ట్రియల్ ఎస్టేట్ ఎదురుగా విస్తరణ శిక్షణా కేంద్రం వద్ద గత నెల రోజుల క్రితం నుంచి పైపులైన్‌లో లీకేజీ ఏర్పడింది. ఈ రోడ్డు మీదుగా అనేక మంది అధికారులు, ప్రజాప్రతినిధులు రాకపోకలు చేస్తున్నా, వృథాగా పోతున్న తాగునీటిపై మాత్రం కనీస శ్రద్ధ చూపడం లేదు. పైపులైన్ లీకైన ప్రదేశంలో చిన్న చెరువుగా మారిపోయింది. సాంబమూర్తి రిజర్వాయర్ నుంచి నీటి పంపింగ్ నిలిచిపోయిన సమయంలో బురదనీరు పైపులైన్‌లోనికి వెళ్లే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ నీటిలో వ్యర్థ పదార్థాలు కలిసిపోవడంతో అతిసార ప్రబలే అవకాశాలు లేకపోలేదని వైద్యులు హెచ్చరిస్తున్నారు. ఇప్పటికైనా పెద్దాపురం మున్సిపల్ ఇంజినీరింగ్ అధికారులు స్పందించి, పైపులైన్ లీకేజీలను అరికట్టాలని స్థానికులు కోరుతున్నారు. పైపులైన్ లీకేజీతో విస్తరణ శిక్షణా కేంద్రం వద్ద నీరు నిలిచిపోయి దోమలు పెరిగిపోతున్నాయని ఈటీసీ సిబ్బంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

పైపులైన్ల లీకేజీతో తాగునీటి వృథా


జగ్గంపేట రోడ్డులో వృథాగా పోతున్న తాగునీరు

పెద్దాపురం: పట్టణంలో నిత్యం నీటి వృథా జరుగుతున్నా అధికార యంత్రాంగం పట్టించుకోవడం లేదని ప్రజలు విమర్శిస్తున్నారు. పట్టణ శివారు జగ్గంపేట రోడ్డులో అగ్నిమాపక కేంద్రం వద్ద ఇటీవలే మంచినీటి పైపులైన్ ధ్వంసమైంది. మూడు రోజులు గడవక ముందే స్థానిక జర్నలిస్ట్ కాలనీ వద్ద అదే పైపులైన్ పగిలింది. నిత్యం రద్దీగా ఉండే జగ్గంపేట రహదారిపై వాహనాల రాకపోకలు ఎక్కువ. మున్సిపల్ యంత్రాంగం పైపులైన్లకు పటిష్ట చర్యలు చేపట్టకపోవడంతోనే నిత్యం అవి లీకవుతున్నాయని స్థానికులు వాపోతున్నారు. మున్సిపల్ పార్కును ఆనుకుని ఉన్న ఇళ్లకు మంచినీటి సరఫరా చేయాలని, కుళాయి కనెక్షన్లు కావాలని పలుమార్లు కోరినా అధికారులు నిమ్మకు నీరెత్తనట్టు వ్యవహరిస్తున్నారని స్థానికులు మండిపడుతున్నారు. మంచినీటి కోసం అక్కడి వారు ఇబ్బందులు పడుతుంటే, సమీపంలోనే మంచినీరు వృథాగా పోతున్నా, సంబంధిత ఇంజినీరింగ్ విభాగం కనీసం స్పందించకపోవడం దారుణమంటూ స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మున్సిపల్ ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి, పైపులైన్లకు మరమ్మతులు చేయించాలని, నీటి వృథాను అరికట్టాలని పలువురు కోరుతున్నారు.

హుండీల ఆదాయం లెక్కింపు


సామర్లకోట పంచారామ క్షేత్రంలో హుండీ ఆదాయం లెక్కిస్తున్న సభ్యులు

సామర్లకోట: స్థానిక పంచారామ క్షేత్రమైన బాలా త్రిపుర సుందరీ సమేత కుమారారామ భీమేశ్వర స్వామి ఆలయంలో గురువారం హుండీల ఆదాయాన్ని లెక్కించారు. దీనిద్వారా 225 రోజులకు రూ.16,00,139 ఆదాయం వచ్చిందని ఈఓ భళ్ల నీలకంఠం తెలిపారు. హుండీల్లో ఇండియన్ కరెన్సీ ద్వారా రూ.15,87,647, ఇతర దేశాల కరెన్సీ రూ.12,492 వచ్చిందన్నారు. నవంబర్ ఒకటి నుంచి కార్తిక మాసం ప్రారంభం కావడంతో ఆలయ ఆదాయం తెలుసుకోవడానికి ముందుగా హుండీల ఆదాయం లెక్కించామన్నారు. గత ఏడాది కంటే రూ.1.80 లక్షల ఆదాయం పెరిగిందని చెప్పారు. దేవదాయ శాఖ తనిఖీదారు ఫణికుమార్ పర్యవేక్షణలో సిబ్బంది భక్తులు, ఉండూరుకు చెందిన శ్రీలక్ష్మీనారాయణ భక్త మండలి మహిళలు లెక్కింపులో పాల్గొన్నారు. ట్రస్టు బోర్డు మాజీ చైర్మన్ కంటే బాబు, సభ్యుడు నాతిపాముల సూరిబాబు, ఈఓ నీలకంఠం, సూపరింటెండెంట్ ఈశ్వరరావులు హుండీల లెక్కింపును పర్యవేక్షించారు.

27న గుడివాడలో అయ్యప్ప పడిపూజ

పెద్దాపురం: ప్రతి ఏటా మండలంలోని గుడివాడ గ్రామంలో నిర్వహించే అయ్యప్ప పడిపూజ ఈ నెల 27వ తేదీన నిర్వహించనున్నట్లు గురుస్వామి, సర్పంచ్ కనపర్తి సీమదొర తెలిపారు. గురువారం ఆయన విలేకర్లకు ఓ ప్రకటన విడుదల చేశారు. ఆ రోజు రాత్రి 7 గంటలకు అయ్యప్ప స్వామి లక్ష బిల్వార్చన, పడిపూజ రేగడమిల్లి రామ్‌దేవ్ శర్మ (రాంబాబు స్వామి) ఆధ్వర్యంలో గురుస్వామి పెచ్చెటి నూకరాజు పర్యవేక్షణలో కార్యక్రమం ఉంటుందన్నారు. మధ్యాహ్నం పేటతుల్లి కార్యక్రమం జరుగుతుందన్నారు. సుమారు లక్ష మందికి పైగా స్వాములు పూజల్లో పాల్గొంటారని తెలిపారు.

రీ సర్వే గ్రామ సభలతో రైతులకు మేలు


ముక్కొల్లు గ్రామ సభలో మాట్లాడుతున్న ఆర్డీవో శ్రీరమణి

కిర్లంపూడి: భూముల రీ సర్వే గ్రామ సభలతో రైతుల భూ సరిహద్దు సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని పెద్దాపురం ఆర్డీవో శ్రీరమణి తెలిపారు. మండలంలోని ముక్కొల్లులో సర్పంచ్ జ్యోతుల రాంబాబు అధ్యక్షతన తహసీల్దార్ జె.చిరంజీవి ఆధ్వర్యంలో గురువారం రీ సర్వే గ్రామ సభ నిర్వహించారు. భూ సమస్యలపై ప్రజల నుంచి వచ్చిన అర్జీలను స్వీకరించారు. ఈ గ్రామ సభను ఆర్డీఓ శ్రీరమణి సందర్శించి రైతుల సందేహాలను నివృత్తి చేశారు. అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో రీ సర్వే డిప్యూటీ తహసీల్దార్ ఆర్.శ్రావణి, వీఆర్వో మందేటి గుర్రయ్య తదితరులు పాల్గొన్నారు.

ఏలేశ్వరం: గ్రామాల్లో నెలకొన్న భూ సమస్యలను పరిష్కరించేందుకే రీ సర్వే నిర్వహిస్తున్నట్టు ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి తెలిపారు. మండలంలోని పెద్దనాపల్లిలో గురువారం రీసర్వేపై గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ రీసర్వేతో రైతుల భూ సమస్యలు పరిష్కారమవుతాయన్నారు. రీ సర్వే ద్వారా రైతుల భూములు ఆన్‌లైన్ చేస్తారన్నారు. సర్వే నంబర్లతో పాటు భూహద్దులు తదితర సమస్యలు ఉంటే రైతులు గ్రామ సభల్లో ఫిర్యాదు చేయాలని సూచించారు. కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

పరిశోధన కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి


రైతులకు స్ప్రేయర్లు పంపిణీ చేస్తున్న శాస్త్రవేత్త జానకి తదితరులు

పెద్దాపురం: ఉద్యాన పరిశోధనా కేంద్రం సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని దుంప పరిశోధనా కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ జానకి అన్నారు. ఎస్సీసీపీ పథకంలో భాగంగా మల్లవరం గ్రామ దళిత రైతులకు స్ప్రేయర్లను గురువారం ఆమె పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ జానకి మాట్లాడుతూ, రైతులకు దుంప తోటలు సాగు చేసే విధానం, చీడపీడల యాజమాన్యంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్త డాక్టర్ పి.సునీత, రైతులు పాల్గొన్నారు.

జిల్లాస్థాయి క్విజ్ పోటీల్లో విద్యార్థుల ప్రతిభ


డీఈఓ చేతుల మీదుగా మెమెంటో, సర్టిఫికెట్ అందుకుంటున్న విద్యార్థులు

శంఖవరం: జిల్లా స్థాయి క్విజ్ పోటీల్లో స్థానిక ఆదర్శ పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచినట్టు స్కూల్ ప్రిన్సిపాల్ కృష్ణవేణి తెలిపారు. కాకినాడలో స్వచ్ఛతా హి సేవ సంస్థ ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన క్విజ్ పోటీల్లో స్థానిక ఆదర్శ పాఠశాలకు చెందిన పదో తరగతి విద్యార్థులు ఉప్పల సత్యమణి సురజ్, వై.బాల మురళీ పాల్గొన్నారు. పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి ద్వితీయ స్థానం సాధించారు. ప్రతిభ చూపిన విద్యార్థులకు డీఈఓ సర్టిఫికేట్, మెమెంటో అందజేశారు. ప్రతిభ చూపిన విద్యార్థులను ఉపాధ్యాయులు, అధికారులు అభినందించారు.

రైల్వే టైమ్ టేబుల్

సామర్లకోట మీదుగా విజయవాడ వైపు వెళ్లు రైళ్లు

రైలు నెంబరు	ఎక్కడ నుంచి ఎక్కడకు	సర్వీసు	రాక	పోక
20805	విశాఖపట్నం - న్యూఢిల్లీ	ప్రతిరోజు	00-08	00-10
12703	హౌరా - సికింద్రాబాద్	ప్రతి రోజు	00-44	00-45
11020	భువనేశ్వర్-బెంగుళూరు	ప్రతిరోజు	00-54	00-55
17220	విశాఖపట్నం-మచిలీపట్నం	ప్రతిరోజు	01-04	01-05
12552	కామాఖ్య - బెంగుళూరు	శుక్ర	01-08	01-10
22883	పూరి - బెంగుళూరు	శని	01-23	01-25
22707	విశాఖపట్నం-తిరుపతి	మంగళ, శుక్ర, ఆది	01-23	01-25
18519	విశాఖ-లోకమాన్యతిలక్	ప్రతి రోజు	01-43	01-45
22859	పూరి - చెన్నైసెంట్రల్	సోమ	03-13	03-15
22825	షాలిమార్-చెన్నైసెంట్రల్	బుధ	03-44	03-35
17258	కాకినాడ-విజయవాడ	ప్రతి రోజు	04-33	04-35
12755	కాకినాడ-భావనగర్	గురు	05-53	05-55
17481	బిలాస్‌పూర్-తిరుపతి	బుధ,ఆది	05-49	05-50
17479	పూరి - తిరుపతి	బుధ, ఆది	05-49	05-50
22851	సంత్రాగచి-మంగుళూరు	శుక్ర	06-13	06-15
18045	షాలిమార్-హైదరాబాద్	ప్రతి రోజు	06-33	06-35
17206	కాకినాడ-సాయినగర్‌షిర్డి	సోమ, బుధ, శని	06-24	06-25
22701	విశాఖపట్నం-విజయవాడ	గురు, ఆది	07-48	07-50
12773	షాలిమార్-సికింద్రాబాద్	గురు	08-03	08-05
12805	విశాఖ-లింగంపల్లి	ప్రతి రోజు	08-44	08-45
17221	కాకినాడ-లోకమాన్యతిలక్	బుధ, శని	09-23	09-25
17240	విశాఖ-గుంటూరు	ప్రతీ రోజు	09-59	10-00
22807	సంత్రగాచి-చెన్నై	బుధ, శని	09-43	09-45
22841	సంత్రగాచి-తాంబరం	మంగళ	09-44	09-45
18567	విశాఖ-కొల్లం	గురు	09-44	09-45
12803	విశాఖ-నిజాముద్దీన్	సోమ,శుక్ర	10-18	10-20
18503	విశాఖ-సాయినగర్	గురు	10-38	10=40
12835	హటియా-బెంగుళూరు	మంగళ,బుధ	11-03	11-05
12376	జసిదీహ్-తాంబరం	గురు	11-04	11-05
18637	హటియా-బెంగుళూరు	ఆది	11-04	11-05
22837	హటియ-ఎర్నాకులం	మంగళ	11-04	11-05
18111	టాటానగర్-బెంగుళూరు	శుక్ర	11-04	11-05
13351	ధన్‌బాద్-అలప్పుజ	ప్రతి రోజు	11-29	11-30
12863	హౌరా-బెంగుళూరు	ప్రతి రోజు	14-44	14-45
17644	కాకినాడ-పుదుచ్చేరి	ప్రతి రోజు	14-53	14-55
18047	షాలిమార్-వాస్కోడాగామా	మంగళ,బుధ,శుక్ర,ఆది	14-59	15-00
12717	విశాఖ-విజయవాడ	ప్రతి రోజు	15-14	15-15
17250	కాకినాడ-తిరుపతి	ప్రతి రోజు	15-28	15-30
18463	భువనేశ్వర్-బెంగుళూరు	ప్రతి రోజు	15-43	15-45
17488	విశాఖపట్నం-కడప	ప్రతి రోజు	16-39	16-40
12845	భువనేశ్వర్-బెంగుళూరు	ఆది	16-29	16-30
12660	షాలిమార్-నాగర్‌కొయిల్	గురు	16-28	16-30
12839	హౌరా-చెన్నై సెంట్రల్	ప్రతి రోజు	16-29	16-30
17210	కాకినాడ-బెంగుళూరు	ప్రతి రోజు	17-38	17-40
15906	డిబ్రుఘర్-కన్యాకుమారి	సోమ	17-54	17-55
17015	భువనేశ్వర్-సికింద్రాబాద్	ప్రతి రోజు	19-03	19-05
12737	కాకినాడ-లింగంపల్లి	ప్రతిరోజు	19-33	19-35
12727	విశాఖ-హైదరాబాద్	ప్రతి రోజు	19-53	19-55
20803	విశాఖ- గాంధీధాం	గురు	20-23	20-25
20819	పూరి- ఓఖా	ఆది	20-23	20-25
12861	విశాఖ-కాచిగూడ	ప్రతి రోజు	20-59	21-00
22801	విశాఖ- చెన్నై	శుక్ర	21-18	21-20
12783	విశాఖ-సికింద్రాబాద్	ఆది	21-18	21-20
22869	విశాఖ-చెన్నై	సోమ	21-18	21-20
12898	భువనేశ్వర్-పుదుచ్చేరి	మంగళ	21-18	21-20
22879	భువనేశ్వర్-తిరుపతి	శని	21-38	21-40
22871	భువనేశ్వర్-తిరుపతి	ఆది	21-38	21-40
17244	రాయగడ-గుంటూరు	ప్రతి రోజు	22-39	22-40
18189	టాటానగర్-ఎర్నాకులం	గురు,ఆది	22-33	22-35
12739	విశాఖ-సికింద్రాబాద్	ప్రతి రోజు	22-54	22-55